# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 152 పేజీలు - 6 శనివారం 26 ఏప్రిల్ 2025


## జవాన్ అప్పగింతకు పాక్ నిరాకరణ

**- మూడో రోజూ జరగని చర్చలు- తమ కుమారుడిని క్షేమంగా తీసుకురావాలని తండ్రి అభ్యర్థన**

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 : పొరపాటున పాకిస్థాన్ సరిహద్దుల్లోకి చొరబడిన బీఎస్ఎఫ్ జవాన్‌ను అప్పగించేందుకు పాకిస్థాన్ రేంజర్లు వరుసగా మూడవ రోజు నిరాకరించారు. ఆ జవాన్ ఆచూకీ చెప్పడానికి కూడా రేంజర్లు ఇష్టపడడం లేదని అధికార వర్గాలు శుక్రవారం తెలిపాయి. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లా వెంబడి ఉన్న ఓ పొలంలో బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్ కానిస్టేబుల్ పూర్ణం సాహును పాకిస్థాన్ రేంజర్లు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. జవాన్ విడుదల కోసం పాక్ రేంజర్లను పలుమార్లు సంప్రదించి చర్చలను కోరినప్పటికీ అవతలి వైపు నుంచి ఇప్పటివరకు సానుకూల స్పందన లేదు. పహల్గాం ఉగ్ర దాడి తర్వాత రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించిన తరుణంలో ఈ ఘటన జరగడం ఆందోళన కలిగిస్తోంది.


## సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:సిఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నాంపల్లి ఎక్సైజ్ కోర్టులో కేసు విచారణకు వ్యక్తిగత హాజరు హాజరు నుంచి రేవంత్‌రెడ్డికి న్యాయస్థానం మినహాయింపు నిచ్చింది. ఈ కేసులో రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా హాజరు కావాలని నాంపల్లి ఎక్సైజ్ కోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది. అయితే, ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డికి అధికారిక కార్యక్రమాల వల్ల కోర్టుకు హాజరు కావడం సాధ్యం కాదని ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు, రేవంత్ రెడ్డికి వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపునిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి కొంత ఊరట లభించినట్లయింది. అయితే, ఈ కేసులో న్యాయస్థానం తదుపరి విచారణను కొనసాగించనుంది. ఈ వివాదం 2024 మే 5న కొత్తగూడెంలో జరిగిన

వివరాలు 2లో

## పాక్ పౌరుల జాబితా పంపండి



- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 25: ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో

వివరాలు 2లో

## కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం



- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

తొలి అక్షరం/శ్రీనగర్,ఏప్రిల్ 25: పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవా దాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్

వివరాలు 2లో

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

- సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి







## సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

- నిరాకరించిన ఢిల్లీ కోర్టు

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత



తొలి అక్షరం/బెంగళూరు,ఏప్రిల్ 25: ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూ రులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదా బాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరుకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు– భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు.

వివరాలు 2లో

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

- మద్దతు ధరలు రాక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు
- వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన హరీష్ రావు



తొలి అక్షరం/సిద్దిపేట,ఏప్రిల్ 25: వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని హరీశ్‌రావు సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట వంటి జిల్లాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు– చేయకపోవడం వల్ల రైతులు దళారులకు అమ్ముకుంటున్నారని

వివరాలు 2లో



## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

- ప్రకటన విడుదల చేసిన డిజిపి

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25: రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయనం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమా ర్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్

వివరాలు 2లో

## సిఎం రేవంత్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

'జన జాతర' సభలో రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో మొదలైంది. తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే ఎస్‌సి, ఎస్‌టి రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై బిజెపి నేతలు తీవ్రంగా స్పందించారు. బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో రేవంత్ రెడ్డిపై ఫిర్యా దు చేశారు. కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పినట్లుగా నకిలీ వీడియోను సృష్టించి, దానిని సోషల్ మీడియాలో షేర్ చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఫిర్యాదుపై రేవంత్ రెడ్డి దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ విచారణను జూన్ 12వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది. దీంతో రేవంత్‌రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది.

## కేసీఆర్ తెలంగాణ జాతిపిత పాటను విడుదల చేసిన కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:** కేసీఆర్ తెలంగాణ జాతి పిత పాటను మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌తో కలిసి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బంజారాహిల్స్ నందినగర్‌లోని తన నివాసంలో విడుదల చేశారు. ఈ పాటను మానుకోట ప్రసాద్ రచించగా, గానం సాకేత్ అందించారు. ఈ పాటకు స్వరాలు మిథున్ కూర్చారు. డీవోపిగా అజయ్ కొడం కొనసాగగా.. దీనికి సహకారం మద్దెల సందీప్ అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దయాకర్‌రెడ్డి, నేవూరి ధర్మేందర్‌రెడ్డి, పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో శాస్త్రవేత్త కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ముసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు- కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్‌ఎస్‌సీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

## సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి నోటీసుల జారీ

**- నిరాకరించిన ఢిల్లీ కోర్టు**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ:ఏప్రిల్25:** 'నేషనల్ హెరాల్డ్ ' మనీ లాండరింగ్ కేసులో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులకు నోటీసులు జారీచేసేందుకు ఢిల్లీ కోర్టు శుక్రవారం నిరాకరించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడి) ఫిర్యాదు (అభియోగపత్రానికి సమానమైనది)ను కొత్త చట్టం నిబంధనల కింద విచారణకు స్వీకరించలేమని ప్రత్యేక జడ్జీ విశాల్ గోగ్నే తెలిపారు. 'అభియోగపత్రంలో కొన్ని దస్తావేజులు మిస్ అయ్యాయి. వాటిని ఈడి దాఖలు చేయాలని ఆదేశించడం జరిగింది. ఆ తర్వాతే నోటీసు ఇవ్వాలో వద్దో అన్నది కోర్టు నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేసింది. 'తామేమి దాచడం లేదు' అని ఈడి కోర్టుకు తెలుపుకుంది. కాగా జడ్జీ విచారణను మే 2కు వాయిదా వేశారు.




## పాక్ పౌరుల జాబితా పంపండి

(మొదటి పేజీ తరువాయి)

నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

## ధాన్యం కొనుగోలులో తీవ్ర నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. క్వింటాకి 2,320 రూపాయలు మద్దతు ధర రావాల్సి ఉండగా దళారులకు 2 వేలు, 2,100 రూపాయలకే అమ్ముకుంటున్నారని చెప్పారు. ఇది రైతు కంటక ప్రభుత్వం అని హరీశ్‌రావు అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్పి సగం మందికి చేయలేదని.. రైతు బంధుని వానకాలంలో ఎగ్గొట్టి యాసంగిలో రెండు మూడు ఎకరాలకే ఇచ్చారని తెలిపారు.అకాల వర్షాలు, వడగండ్ల వానల భయంతో రైతులు కల్లాల్లోనే ధాన్యాన్ని దళారులకు అమ్ముకునే దుస్థితి నెలకొందని హరీశ్‌రావు అన్నారు. గతేడాది వానాకాలంలో మొత్తం 1 లక్షా 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరిస్తామని చెప్పి, కేవలం 52 వేల మెట్రిక్ టన్నులే సేకరించగలిగిందని అన్నారు. మిగతా 90 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బయటకు వదిలేసిందని.. అంటే మూడొంతుల్లో ఒక వంతు మాత్రమే కొనుగోలు చేయగలిగిందని అన్నారు. రెండొంతుల ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు అమ్ముకున్నారని చెప్పారు. యాసంగి పంటకు కూడా ప్రభుత్వంలో అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అకాల వర్షాలు, గాలి దుమారం వల్ల మూడు నాలుగు లక్షల ఎకరాల్లో పంట దెబ్బతిన్నది. అందుకు ఎకరాకి 20 వేల రూపాయలను ఇన్‌పుట్ సబ్సిడీగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదిక తెప్పించుకొని రైతులను ఆదుకోవాలన్నారు. నంగునూరు మండలం పాలమాకుల వద్ద కొనుగోలు కేంద్రంలో వడ్లు కొని వారం అయినా ఇంకా రైతులకి డబ్బులు ఇవ్వలేదని హరీశ్‌రావు మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమో 48 గంటల్లో రైతులకు డబ్బులను అకౌంట్‌లో వేస్తున్నామని హైదరాబాద్‌తో చెబుతారని అన్నారు. గన్నీ బ్యాగులు నాణ్యంగా లేకపోవడం వల్ల హమాలీలకు ఇబ్బందిగా ఉందని.. తూకంలో క్వింటాకి రెండు కిలోలు తరుగు తీస్తున్నారని మండిపడ్డారు. అటు- అకాల వర్షాలు, ఇటు- రైతు బంధు, మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న రైతాంగాన్ని వెంటనే ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

**● మాజీ ఐజి ప్రభాకర్ రావు బెయిల్ పిటషన్‌పై విచారణ**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

## మంత్రి పొంగులేటి పిఎల పేరుతో వసూళ్లు

**● ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:** ఈజీమనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్‌ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటి-కై-నా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి ( 34), మచ్చ సురేష్ ( 30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**● సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి**




**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:** హెచ్‌ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు.భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

## జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

(మొదటి పేజీ తరువాయి)

డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్‌ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భు తాలు సృష్టిస్తున్నా మని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చూసి బీఆర్‌ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్‌ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్‌ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్‌ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్‌ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

## పాక్ పౌరులు తోణం దేశం విడిచి వెళ్లాలి

**● ప్రకటన విడుదల చేసిన డిజిపి**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాలని, లేకుంటే చటంటప్రకారం చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీలు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీసాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకిస్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉన్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# తొర్రూర్‌లో చర్చి బజార్‌ని గణేష్ నగర్ జంగల్ బజార్‌గా మార్చిన శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ వారు



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) ఏప్రిల్ 25:** తొర్రూర్ పట్టణ కేంద్రంలోని గురువారం శ్రీరామాంజనేయ దళ్ సంస్థ ఆధ్వర్యంలో ప్రస్తుతం చర్చి బజార్ అని పిలవబడే బజారునీ గణేష్ నగర్ జంగాల బజార్ అని పేరు పెట్టి బోర్డు బాధడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రామాంజనేయ దళ్ సంస్థ అధ్యక్షులు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ.. మన తొర్రూర్ పట్టణ ప్రజలు నేడు నుంచి ప్రతి ఒక్కరు కూడా మన హిందూ ధర్మాన్ని కాపాడాలని ఉద్దేశంతో చర్చి బజార్ పేరుని తీసివేసి మన హిందూ ధర్మ పేరు గణేష్ నగర్ జంగాల బజార్ గా మార్చడం జరిగింది ప్రతి ఒక్కరు కూడా ఇప్పుడు నుంచి ఈ పేరుని పిలవాలని కోరారు అదేవిధంగా గణేష్ నగర్ జంగాల బజార్ బోర్డు దాత కిన్నెర రాజు ఈ బోర్డు ని ఇవ్వడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం అర్జున్ రాజు, అల్లం నరసింహ, తూర్పాటి బాబు,నర్కుటి గజానంద్, శ్రీ రామాంజనేయ దల్ సంస్థ సభ్యులు తోట శీను,పస్తం లక్ష్మణ్, పేర్ల శ్రీనాథ్, తూర్పాటి సుబ్రహ్మణ్యం, కొండపల్లి బిక్షపతి, శిరీషల మస్తాన్, పత్తి సునీల్, పస్తం శీను, కిన్నెర యాదగిరి,పస్తం హుస్సేన్, అల్లం అంజయ్య, టేకు సమ్మయ్య,నర్కుటి అబ్బ స్వామి, తూర్పాటి శ్రీరామ్,రేబల్లి రామన్న, హరి మామ,తదితరులు పాల్గొన్నారు

# పాకిస్తాన్ ఉగ్రమూఖలపై సర్జికల్ స్ట్రైక్ జరగాలి: డాక్టర్ కందుల నాగరాజు




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తూ, ఉగ్రదాడిలో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మానుకోటలో భారత్ వికాస్ పరిషత్ మరియు నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక భగత్ సింగ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు కొవ్వత్తులతో జోహార్ అమరవీరులకు అనే నినాదాలుచేస్తూ ర్యాలీ నిర్వహించారు. నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఈ ఉగ్ర దాడికి మన దేశంలో ఉన్న కొన్ని తీవ్రవాద ప్రేరేపిత శక్తులు పాకిస్తాన్ ఉగ్ర వాదులతో చేతులు కలిపి కాశ్మీర్ యొక్క పర్యాటక రంగాన్ని మరియు అస్తిత్వాన్ని దెబ్బతీయడానికి దాడులు చేయిస్తున్నారని, ఈ దాడి చేసిన వారిని మరియూ ఈ దాడికి సహాయం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, పాకిస్తాన్ ఉగ్రమూఖలపై సర్జికల్ స్ట్రైక్ చేయాలని యాత్రికులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు. విశ్రాంత సైనికుల సంక్షేమ సంగం ప్రధాన కార్యదర్శి కొమ్ము కేశవరావు మాట్లాడుతూ పహల్గాం అనేది వేరే దేశంలో లేదు మన దేశంలో ఒక అంతర్భాగమని భారతీయులందరూ ఐక్యంగా ఉండి ఈ దాడికి నిరసన తెలపాలంటు, విదేశీ వస్తువులను బహిష్కరించాలని కోరారు. సఖీ మండలి సభ్యులు సునీత పున్నం చంద్ మల్పాని మాట్లాడుతూ దాడి లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని తెలిపారు. ఈ ర్యాలీలో నేతాజీ సేవాసమితి సభ్యులు లక్ష్మణ్,వివేక్, గంగాధర్, మైస రోహిత్, సామ శ్రీనివాస్, భవిరిశెట్టి శ్రీనివాస్ ,భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ బాధ్యులు నాగేందర్,ప్రభాకర్ రెడ్డి,జయ ప్రకాశ్ ,ఆవుల శ్రీనివాస్,విశ్వనాథం, పున్నం చంద్, భూపాల్ రెడ్డి,మరియు సఖి మండలి మహిళా మూర్తులు పద్మ, ఆర్తీ , మంగ, జ్యోతి, రాజశ్రీ, కోమల్ , విష్ణుకాంత, మంజు సుమారు 70 మంది పాల్గొన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా శాంతి ర్యాలీ

**● పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జమ్మూ కాశ్మీర్ లోని పర్యాటక ప్రదేశం పహల్గాంలో భారతీయ పౌరులపై చేసిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు.... వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ మల్టీపుల్ వైస్ ప్రెసిడెంట్ మాలే యోగిశ్వర్**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** మతం పేరు అడిగి సామాన్య పర్యాటకులపై దాడి చేసినందుకు నిరసనగా వాసవి కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు నాల వేణుగోపాల్ అధ్యక్షతన స్థానిక వాసవి దేవాలయం నుండి నెహ్రూ సెంటర్ వరకు శాంతి ర్యాలీ నిర్వహిస్తూ ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేస్తూ మృతి చెందిన వారికి నివాళులు అర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భారతీయ పౌరులపై అమానుషంగా ఉగ్రవాదుల దాడి పాల్పడి సుమారు 28 మందిని కాల్చి చంపడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. ఉగ్రవాదుల దాడిని కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జమ్ము కాశ్మీర్ భారత్ లోనే స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి అంతర్భాగమని చెప్పారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదుల ను కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి కపుల్స్ క్లబ్ సెక్రటరీ జంగాల విజయ్, కోశాధికారి వనమాల సురేష్, ఇమ్మడి కృషుడు, జంగాల సదా శివుడు, బొల్లం శ్రీనివాస్, వల్లల రమేష్,లక్ష్మి నారాయణ, ఈగ శ్రీనివాస్, తల్లాడ అంబరీష, తదితరులు పాల్గొన్నారు.




# ఆదివారం చిల్లంచర్ల గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**● ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్.... ఐనాల పరశురాములు**




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** ఈనెల 27 ఆదివారం చిల్లంచర్ల గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాధమిక పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు తెలిపారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలలకు ఉచిత కంటి ఆపరేషన్ పై అవగాహన కల్పిస్తు ప్రచారం చేస్తున్న సందర్భంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామ స్థానిక ప్రభుత్వ మండల ప్రాధమిక పాఠశాలలో రివ్యూ సమావేశం నిర్వహించిన అనంతరం ఐనాల పరశురాములు మాట్లాడుతూ ఈనెల 27 ఆదివారం రోజున మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణ లొ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు, జీరాక్స్ లు మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రోజు వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్, చిల్లంచర్ల కో ఆర్డినేటర్ ఆలువాల మంజుల మరిపెడ టౌన్ కో ఆర్డినేటర్ బోడ తుల్సా నాయక్, అబ్బాయి పాలెం కో ఆర్డినేటర్ జినక క్రిష్ణమూర్తి, యల్లంపేట కో ఆర్డినేటర్ నలబోతు విజయ తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్ పెహల్‌గాంలో జరిగిన ఉగ్రదాడి

**● చనిపోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన మహబూబాబాద్ ముస్లింలు ● ఉగ్రవాదానికి కుల మతాలు ఉండవన్న ముఫ్తీ అలంగీర్....**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** మహబూబాబాద్ లోని మునిసిపాలిటి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఉమర్ ఫారుఖీ మసీదులో శుక్రవారం నమాజ్ అనంతరం కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులలో చనిపోయిన హిందూ, క్రిస్టియన్, ముస్లిం సోదరుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని మహబూబాబాద్ ముస్లింలు తెలియజేస్తూ ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ముఫ్తీ అలంగీర్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి కులము, మతం అంటూ ఉండదని, హింసకాండే దానికి ప్రధానమని, కాశ్మీర్లో చనిపోయిన వాళ్లు హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు కాదని, మానవులని మానవత్వం ఉన్న వాళ్ళందరూ ఈ చర్యను తీవ్రంగా ఖండించాలి" అన్నారు. దేశంలోని ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పనిచేయాలని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న దాన్ని అడ్డుకోవాలని, శాంతితో, సహనంతో మెలగాలని దేశ ముస్లిం లందరికీ పిలుపునిచ్చారు. అనంతరం ఉగ్రవాదానికి, పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహ్మద్ ఖాన్, మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ అజీజ్, ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్, జాకీర్, ఖాన్ ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ సత్తార్, నిజాం, హకీమ్, అబ్దుల్ రహీం,మఖ్బూల్,బదర్,సలీం,సాజిద్, జావీద్, నజీర్, అలీం, ఆర్టిస్ట్ బాబా, ఆబిద్, కలీం,పాషా, ఫయాజ్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక దినోత్సవం జయప్రదం చేయాలి

**● సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కూలీల సమావేశం బానోత్ కాంతి అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న హాజరై మాట్లాడుతూ 1886 వ సంవత్సరంలో చికాగో నగరంలో కార్మికులు 16 గంటల పని దినాన్ని ఎనిమిది గంటలకు తగ్గించాలని లక్షలాదిమంది కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న క్రమంలోపెట్టుబడుదారులు శ్రమ దోపిడీ వర్గాలు కలిసి కార్మికుల ఆందోళన జీర్ణించుకోలేక వారిపై తుపాకి గుల్ల వర్షాన్ని కురిపించి లక్షలాదిమంది కార్మికులను నేల రాశారు. నేలరాలిన కార్మికుల రక్తంతో తడిచిన చుక్కను ఎర్ర జెండాగా మనిషి ఆ జెండా నీడలో పోరాటాన్ని ఉధృతం చేసి 16 గంటల పని దినం నుంచి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారు. ఆ ఉద్యమంలో అమరులైన కార్మికులను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిగా తీసుకొని ప్రతి సంవత్సరం మే డే ని సుమారు 80 దేశాలలో అధికారికంగా జరుపుకుంటారని అలాగే మే ఒకటి మహబూబాబాద్ పట్టణంలో జరగబోయే వేలాది మంది తో ర్యాలీ బహిరంగ సభా కార్యక్రమానికి కార్మికులందరూ పట్టణ నలుమూలల నుంచి హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలు, నాగమ్మ, జ్యోతి, మాలి, విజయ్, హరి, పద్మ, శిరీష, భవాని, సంధ్య, ఉపేంద్ర, బుల్లి, జనక, జానకి, లచ్చు, శారదా, హేమ, మంగ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకి భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సు




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు శుక్రవారం మహబూబాబాద్ మండల కేంద్రం, ఏటిగడ్డతండ,రైతు వేదికలో, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై, పహేల్గాం, ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు నివాళులు అర్పించి, తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై అవహన కల్పించారు,ఈ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి,ఎంపిడిఓ రఘుపతి రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.


# మే 1 జరిగే మేడే కార్యక్రమన్ని జయప్రదం చెయ్యాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** మహబూబాబాద్ పట్టణ ఎల్బీజీ నగర్ కాలనిలో బడుగుల లక్ష్మయ్య,ఎస్.కె మకరంజాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో సూర్నపు సోమయ్య మాట్లాడుతూ మేడే ను ప్రపంచ వ్యాపితంగా కార్మికులు, కర్శకులు, మహిళలు విద్యార్థులు పండుగగా జరుపుకోవాలని అన్నారు. మే 1న జరిగే మేడే ఉత్సవల్లో ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా మృతవీరులను స్మరించుకుంటూ మహబూబాబాద్ పట్టణంలో లో జరిగే భారీ ర్యాలీలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్. శాఖ కార్యదర్శి బడుగుల లక్ష్మయ్య. బానోతు లింగ్య నాయక్. పాటి సారయ్య పార్టీ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం శుక్రవారం రోజున మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేగు శ్రీనివాస్ మనవడు నిక్షిత్ దేవ్ మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. వీరివెంటా మండల కాంగ్రెసు నాయకులు ఉన్నారు.

# కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న చల్లా నరసింహారెడ్డి



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి పి సైదులు ఏప్రిల్25:** జమ్ము కశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడికి నిరసనగా హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా,పీవీ మార్గ్‌లో కొవ్వొత్తుల ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర టియూ ఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పాల్గొన్నారు.





## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు సొంటి రంజిత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపెల్లి పిఏసీయస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గంట దామోదర్ రెడ్డి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సూరిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుల కవిరాజ్,నాయకులు కోటగిరి సాంబయ్య, పరకాల రాజన్న గునిగంటి శ్రీనివాస్,మేకల రాములు, పులి అశోక్, గుండ సతీష్, కొలిపాక వెంకన్న, పిట్టల శ్రీనివాస్ అన్న బోయిన లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకునికి శ్రద్ధాంజలి ఘటించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 25:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సుక్క చక్రపాణి,అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన, పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, కొత్తపెల్లి రత్నం, తోపనపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ఓర్రె సూరయ్య, మాజీ సర్పంచ్ పకీర్ మియా, రాజ్ కుమార్, నాగిరెడ్డి,యాదగిరి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని హాసినికి సన్మానం

### - నెక్కొండ పిఎస్ చైర్మన్ మారం రాము



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 25:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన కొయ్యడ హాసిని, డాటర్ ఆఫ్ కొయ్యడ సుధాకర్ టీజీ ఆర్టీసీ లో ద్వితీయ సంవత్సరం ఎం పీ సీ పూర్తి చేసుకున్న హాసిని 992/1000 మార్కులు సాధించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను ప్రభుత్వ పాఠశాల-కళాశాల నుండి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారం రాము, ఖలీల్ యువ,మరియు కారింగుల సురేష్, మల్లంపాటి సంజీవరెడ్డి, దాసరి వీరభద్రయ్య, తేజావత్ గోపి నాయక్, మాలోత్ దేవేందర్ నాయక్, డోలి రవి,పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన జిల్లా హౌసింగ్ అధికారి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా:** యాదాద్రి భువనగిరి జిల్లా హౌసింగ్ అధికారి విజయ్ సింగ్ శుక్రవారం రోజున గుండాల మండలంలోని గుర్జుబావి, ఆత్మకూరు(ఎం) మండలంలోని తిమ్మాపురం, అడ్డగూడుర్ మండలంలోని మానాయకుంట గ్రామాల్లో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పరిశీలించారు. వీరివెంటా ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారులు పాల్గొన్నారు.



# బిజెపిని గద్దెనెక్కించడానికి బిఆర్ఎస్ ప్రయత్నం

**● జులై 5, 6న కొరివిలో సిపిఐ 3వ జిల్లా మహాసభలు ● కాశ్మీర్ ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రేపు ఏప్రిల్ 26 న అన్ని మండల కేంద్రాల్లో శాంతి ర్యాలీలు ● ఆత్మ చైర్మన్‌గా ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డి కి సిపిఐ ఆధ్వర్యంలో ఘన సన్మానం ● మేడే జయప్రదం చేయండి ● సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారథి పిలుపు**






**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి అధ్యక్షతన స్థానిక వీరభవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి బీఆర్ఎస్ ఒక్కటై లోపాయికార ఒప్పందం చేసుకున్నాయన్నారు రానున్న ఎన్నికల్లో బిజెపిని గద్దెనెక్కించడానికి టిఆర్ఎస్ విఫలయ ప్రయత్నం చేస్తుందన్నారు. కానీ వచ్చే ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ అడ్రస్ గల్లంతయితాయని మతోన్మాద పార్టీలను కమ్యూనిస్టులు రాష్ట్రంలో రానీయకుండా పోరాటాలు ఉద్యమాలు చేస్తున్నామని అన్నారు రాష్ట్రంలో ప్రజల పక్షాన సిపిఐ పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ మహబూబాబాద్ జిల్లా మూడవ మహాసభలు జూలై 5 6న కొరివి మండల కేంద్రంలో జరుగుతాయని ఈ మహాసభలను వేలాదిగా కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో ప్రజల సమస్యలను భవిష్యత్తు పోరాటాలను చర్చించి ముందుకు పోతామని దిశా నిర్దేశం చేశారు కాశ్మీర్లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ పెహల్గాం లో మరణించిన వారికి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సమావేశం రెండు నిమిషాల మౌనం పాటించింది ఏప్రిల్ 26న రేపు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో టెర్రరిస్టుల దాడిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీలు చేయాలని బి విజయసారథి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రానున్న మేడే వేడుకలను వాడవాడనా గల్లి గల్లినా జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో వేలాది మందితో భారీ ప్రదర్శన చేస్తున్నట్టు వారు తెలిపారు.ఆత్మ కమిటీ చైర్మన్గా ఎన్నికైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి కి ఈ సందర్భంగా జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి బొకేలు అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి అజయ్ సారథి రెడ్డి, నల్లు సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వరిపల్లి వెంకన్న, కట్లోజు పాండురంగ చారి, నెల్లూరు నాగేశ్వరరావు, తండ సందీప్, చొప్పరి శేఖర్, బైస స్వామి, సారిక శ్రీనివాస్, జంపాల వెంకన్న, వెలుగు స్రావన్, బానోతు లింగ్య నాయక్, ఎండి ఫాతిమా, మాలోతు రవీందర్, జలగం ప్రవీణ్, చిర్ర సత్యనారాయణ, లక్ష్మణ్, వంకాయలపాటి చిరంజీవి, నాదెండ్ల పద్మ పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన కొయ్యడ హాసినిని శాలువాతో సత్కరించిన టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి

**● నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 25:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామానికి చెందిన కొయ్యడ హాసిని, డాటర్ ఆఫ్ కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం , టీ జీ ఆర్ జె సి లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ పూర్తి చేసుకున్న హాసిని 992/1000 మార్కులు సాధించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ఫలితాలను ప్రభుత్వ -కళాశాల నుండి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానంలో నిలవడం జరిగింది. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని ఐఏఎస్ గోల్ రిచ్ కావాలని దీవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిటిసి సభ్యులు సొంత రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కీ అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, చిన్న కోర్పోల్ గ్రామ మాజీ సింగల్ విండో డైరెక్టర్ గంగపురి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ రాజు, కొయ్యడ ఐలయ్య,సుధాకర్ కొయ్యడ నెక్కొండ మండలం తొలి అక్షరం రిపోర్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 ప్రపంచ మలేరియా దినోత్సవం

**● ప్రపంచ మలేరియా దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు.... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పక్షాన నిర్వహించిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ 2008 నుండి ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని,దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజలలో మలేరియా నివారణ పైన అవగాహన కల్పించి వివిధ శాఖల సమన్వయంతో పునరంకితులై ప్రపంచవ్యాప్తంగా మలేరియాని నిర్మూలించాలన్నారు. భారతదేశంలో 2030 సంవత్సరం వరకు మలేరియాని నిర్మూలించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలంగాణ రాష్ట్రం మరియు మహబూబాబాద్ జిల్లాలో మలేరియా వ్యాధిని తగ్గించడంలో గణనీయమైన ప్రగతిని సాధించిందనీ తెలిపారు. 2030 నాటికి భారత దేశంలో మలేరియా పూర్తిగా నిర్మూలనకై నిబద్ధతగా పని చేస్తున్నామని పేర్కొన్నారు.దోమలు ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువులు, దోమల ద్వారా మలేరియా, ఫైలేరియాసిస్, డెంగీ, మెదడువాపు, చికును గున్యా, జికా లాంటి వ్యాధులు వ్యాపిస్తాయనీ మన ఇల్లు మరియు పరిసరాలలో సాధారణంగా అనాఫిలస్, క్యూలెక్స్ ఈడిస్, మాన్సోనియా దోమలు పెరుగుతాయనీ అన్నారు.జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ దోమల నివారణకు సహకరించి, దోమల బారినుండి కాపాడుకోవటమే కాక దోమల వలన వ్యాపించు వ్యాధుల నుండి తప్పించుకోవాలని ఇంటిలో గాని, ఇంటి ఆవరణలోగాని నీళ్ళ కుండీలు, బావుల మీద దోమలు గుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ కనీసం వారానికొకసారి నీరు నిలువ చేసే పాత్రలను ఖాళీ చేయాలనీ, డ్రైడే ను పాటించాలనీ ఇంటి ఆవరణలో నీటి గుంటలు లేకుండా చూడాలన్నారు ఇంటిపై ఉన్న ఓవర్హెడ్ ట్యాంకుల పైన దోమలు గ్రుడ్లు పెట్టకుండా మూతలు పెట్టాలనీ, సెప్టిక్ ట్యాంక్ గొట్టం,గ్యాస్ సైడ్లైన్ పైన పలుచని బట్ట చుట్టాలి. దీనివలన దోమల నివారణ జరుగుతుందనీ పేర్కొన్నారు .ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సబ్ సెంటర్ లలో, ఏఎన్ఎం, ఆశ మరియు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఆర్డిటి మలేరియా నిర్ధారణ పరీక్షల కిట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి, కురివి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీహరి, ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, పురుషోత్తం, గీత, ఎంపీహెచ్ఇఓ కేఎల్ఎన్ స్వామి గౌస్, సూపర్వైజర్లు ఫయిముద్దీన్, హెల్త్ అసిస్టెంట్లు,సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# క్రికెట్ పోటీలకు బహుమతులు

**● కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్ ● జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ సహకారంతో క్రికెట్ నిర్వహించిన ఈగల్ క్రికెట్ క్లబ్ వారని అభినందించిన డాక్టర్ వివేక్ ● మానసిక ఉల్లాసానికి క్రికెట్ దోహదపడుతుంది ● స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్... చంద్రమౌళి ● కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్, సీఈఓ డాక్టర్ వివేక్ సహకారంతో మొదటి బహుమతి 1 లక్ష, రెండోవ బహుమతి 70 వేల రూపాయలు డాక్టర్ వివేక్ అందించారు**







**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈగల్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ బాస్ ఎస్పీ సుధీర్ రామనాథ కేకన్ సహకారంతో రాష్ట్రస్థాయి క్రీడ క్రికెట్ పోటీలు నిర్వహించిన సందర్భంగా, శుక్రవారం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ సీఈవో హాజరై విజేతలకు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, శారీరిక దృఢత్వం పెంచుతుందని ఆరోగ్యపరంగా క్రీడలు చాలా అవసరం అని తెలిపారు.క్రీడల వలన పోటీతత్వం పెరుగుతుందని తద్వార గెలవాలనే తపన పెరుగుతుంది అని అన్నారు.ఆటల్లో గెలవడం ఓడిపోవడం సహజం అని, ప్రయత్నం చేయడంలో ఓడిపోవద్దు అని ఓడిపోయిన టీం కు హితవు పలికారు.విజయాలు వచ్చినప్పుడు పొంగిపోవద్దు అపజయాలు వచ్చినప్పుడు కుంగిపోవద్దు అని తెలిపారు.కిసాన్ పరివార్ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మొదటి బహుమతి 1 లక్ష, రెండోవ బహుమతి 70 వేల రూపాయలు డాక్టర్ వివేక్ అందించారు.ఈ కార్యక్రమం లో ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు భీమా నాయక్, డివైగిరి ,కిసాన్ పరివార్ మేనేజర్ హరి బాబు, డి ఎస్ ఎఫ్ ఐ నేతలు శాంతి కుమార్, సూర్య ప్రకాష్,శివ వర్మ,విష్ణు నాయక్, తదితరులు పాల్గొన్నారు..

# ఏప్రిల్ 27 బిఆర్ఎస్ బహిరంగ సభలో కేసీఆర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కోసం హామీ ఇవ్వాలి

**● సామాజిక తెలంగాణ లక్ష్యంగా మాజీ ముఖ్య మంత్రి వర్యులు కెసిఆర్ ఈ నెల 27 న బహిరంగ సభలో ఉద్యమ కారులకి అనుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్న..... మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ ప్రధాన కార్యదర్శి... నాయిని శ్రీనివాస్ రెడ్డి**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభలో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం, ఆత్మగౌరవంకి మద్దతుగా బహిరంగ సభ లో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ వచ్చి 11 సంవత్సరాలు అవుతున్నా రాష్ట్ర సాధనకోసం అహర్నిశలు కష్టపడి ఉద్యమంలో పని చేసి ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమ కారులను మరచి ఉద్యమ ద్రోహులకు మంత్రి పదవులు ఇచ్చి నీకు గాన బజానా చేసే కళాకారులకు కొంతమందికి నెల వారి జీతాలు ఇచ్చి ఉద్యమములో ప్రాణాలు అర్పించిన వారి త్యాగాల పునాదుల మీద మీరు పదవులు పొంది వారి కుటుంబాల్ని గాలి కోదిలి మలి దశ తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లిని అవమానిచ్చిన కెసిఆర్ ఉద్యమ కారులకి సమాధానం చెప్పాలి. లేదు అంటే ఉద్యమ నాయకుడు చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన అనే కెసిఆర్ ఉద్యమ ద్రోహిగా మిగులుతడు. ఉద్యమ కారులకు జరిగిన నష్టాన్ని గుర్తించి ఉద్యమ కారుల పక్షాన నేను వుంటా అని బహిరంగ సభ సాక్షిగా ప్రకటన చేయాలని కోరుకుంటున్నాను.మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరమ్ నాయకులు జిల్లా అధ్యక్షులు ముద్దశెట్టి,ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు సోమారాపు వీరస్వామి,బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి వన్నం రామారావ్,గార్ల మండల అధ్యక్షులు షేక్ జానిమియా,కాసం ఉప్పల్ రెడ్డి,భీమన పల్లి యాదగిరి,తదితరులు పాల్గొన్నారు.

## పహేల్ గామ్‌లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన భారతీయ సైనికులకు నివాళులు..

● నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరులు నిరసన



**తొలి అక్షరం/నరసింహుల పేట ఏప్రిల్ 25:** మంగళవారం పహేల్ గామ్‌లో భారతీయ పౌరులపై జరిగిన ఉగ్రవాద దాడికి నిరసనగా నర్సింహులపేట మండల ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జ్ ధరించి జుమ్మా నమాజ్ ప్రార్థనలో పాల్గొని ఉగ్రవాద దాడిలో మరణించిన భారతీయ సైనికులకు మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మరణించిన సైనికుల వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం?? అదేవిధంగా భారతదేశంలో హిందూ ముస్లిం అందరూ కూడా భాయ్ భాయ్ అనే విధంగా జీవిస్తున్నాం, అదేవిధంగా ఈ ఉగ్రవాద దాడిలో పాల్గొన్న వాడు ఎవడైనా సరే వారందరినీ మన భారతీయ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో నరసింహుల పేట మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, నరసింహుల పేట మజీద్ కమిటీ అధ్యక్షులు జాహుర్, మైనోద్దీన్, తహర్, నైం పాషా, మైపాషా,మున్వర్ ఖాజా, నైమోద్దీన్, అన్వర్, మాదార్, జాఫర్, అఫ్జల్, జానీ, తదితరులు పాల్గొని జై బోలో భారత్ మాతాకీ జై అంటు నినాదాలు చేశారు

## పహల్గాం ఉగ్రవాదుల దాడి మానత్వంపై జరిగిన దాడి

● అమరవీరుల కుటుంబాలను ఆదుకొని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** జమ్మూ కాశ్మీర్ పహేల్గాంలో అమాయక టూరిస్టులపై టెర్రరిస్టుల దాడిని ఖండిస్తూ ఆలేరు పట్టణంలోని బస్టాండ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఉగ్రవాద దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడి మానవత్వంపై ఉగ్రవాదులు చేసిన దాడి అని ఉగ్రవాదానికి ఒక మతము జాతి లేవని ఉగ్రవాదం ప్రపంచంలో ఏ రూపంలో ఉన్న మానవ మనుగడకు ముప్పుగా పరిణమిస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.దేశంలో శాంతిభద్రతలు కాపాడవలసిన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల 23 మంది పర్యాటకులు తమ ప్రాణాలు కోల్పోయారని, గతంలో పుల్వామా ఘటన జరిగిన సందర్భంగా అనేక కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పాటిస్తున్నామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దాడి జరిగిన తర్వాత అత్యవసర సమావేశాలు జరపడం విడ్డూరం అని వారు అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులను కఠినంగా శిక్షించి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరుల కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఉగ్రవాద దాడులను సాకుగా చూపి దేశంలో అలజడులు సృష్టించేందుకు కొన్ని శక్తులు కుట్రలు చేస్తున్నాయని భారత దేశంలో ప్రజల మధ్య మతాల మధ్య జాతుల మధ్య వైరుధ్యాలను సృష్టించేందుకు దేశం బయట నుండి పనిచేసే అరాచక శక్తులతో పాటుగా దేశంలోపల అంతర్గతంగా కొన్ని శక్తులు దేశ ప్రజల మధ్య ఐక్యతను దెబ్బతీసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని ఈ తరుణంలో నిజమైన దేశభక్తులు దేశంలోని మేధావులు ప్రజాస్వామ్యవాదులు దేశాన్ని ఐక్యంగా నిలిపేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాడి రైతుల జిల్లా నాయకులు మంగ నరసింహులు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మురిగాడి చంద్రశేఖర్, సిపిఎం మండల నాయకులు సూదగాని సత్యరాజయ్య, ఘనగాని మల్లేశం, పిక్క గణేష్, చెక్క పరశురాములు, కాసుల నరేష్, మోరిగాడి లక్ష్మణ్, మోరిగాడి అజయ్, అబ్దుల్ మతిన్, మొరిగాడి అశోక్, బర్ల సిద్ధులు, ఎండి అమీర్, ఘనగాని రాజు, చౌడబోయిన యాదగిరి, మాదాని నవీన్, ఎండి అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజలకు వరం

● ప్రశ్నించే తత్వంతో పారదర్శక పాలన

● ఐఏఏవీవో వ్యవస్థాపక అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** అధికారులు చట్టాలకు అనుగుణంగా పారదర్శకంగా పని చేసినప్పుడు ప్రజలకు సమస్యలు అనేవి చాలా తక్కువగా వస్తాయని ఇండియన్ ఆక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ( ఐఏఏవీవో ) జాతీయ అధ్యక్షులు అయ్యంకి సురేష్ బాబు అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక వరమని ప్రశ్నించే తత్వంతో పారదర్శక పాలన సాగుతుందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసిల్దారు కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం పలు రికార్డులను గురువారం రోజున ఆయన తనిఖీ చేసి మాట్లాడారు.ప్రజలలో ప్రశ్నించే తత్వం పెరిగినప్పుడు పారదర్శక పాలన అందుతుందని సమాచారహక్కు చట్టం అందుకు దోహద పడుతుందని చెప్పారు. ప్రభుత్వ పాలనకు సంబంధించి ప్రతి విషయం ప్రజలు తెలుసుకునేందుకు సమాచారహక్కు చట్టం (ఆర్టీఐ యాక్ట్) ఉందని ఈ చట్టం ద్వారా పౌరులు అడిగిన సమాచారాన్ని కచ్చితంగా ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. నిర్ణీత సమయంలో కోరిన సమాచారం ఇవ్వకపోతే అప్పీలు కూడా చేయవచ్చని వివరించారు. ఒకవేళ దరఖాస్తు చేసుకున్న వారు వివిధ శాఖలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేయవచ్చని మొదటి గంట ఉచితమని ,తరువాత ప్రతి గంటకు రూ.5 ఉంటుందని అన్నారు. రికార్డుల తనిఖీలో బాగంగా సమాచార హక్కు చట్టం ప్రకారం ఇండియన్ ఆక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆలేరు తహసీల్దారు కార్యాలయం రికార్డులను డిప్యూటీ తహసీల్దారు సమక్షంలో తనిఖీ చేసామన్నారు. రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక ప్రజలకు భారతీయ చట్టాలపై అవగాహన కల్పించేందుకు ఇండియన్ ఆక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ( ఐఏఏవీవో )ను ఏర్పాటు చేసామని తెలుగు రాష్ట్రాలతో పాటుగా తమిళనాడు, కర్ణాటక లలో ప్రస్తుతం ఆర్గనైజేషన్ సేవలు అందిస్తుందని ,త్వరలో దేశవ్యాప్తంగా ఐఏఏవీవో సేవలను విస్తరిస్తామని చెప్పారు. ఇండియన్ ఆక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా సామల సిద్దులు, వైస్ చైర్మన్ గా ముల్లెక్కల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కందగట్ల శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారికి నియామక పత్రాలు అందజేసామన్నారు. ప్రజలకు చట్టాలపై అవగాహన తెలియజేయడానికి ముందుకు వచ్చి ఆర్గనైజేషన్ లో సభ్యత్వం పొందాలని సూచించారు.

## కాశ్మీర్ ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం సోదరుల భారీ ర్యాలీ

● ఇది మానవత్వం పై దాడి, దేశం పై దాడి

● ఉగ్రవాదం నశించాలి మిన్నంటిన నినాదాలు






**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 25:** కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా ముస్లిం మతపెద్దల పిలుపు మేరకు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లో ముస్లిం సోదరులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడి అత్యంత హేయమైన చర్య గా అభివర్ణించారు. ఇలాంటి ఘతుకానికి పాల్పడిన ఎవ్వరిని వదిలిపెట్టేది లేదని కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఎలాంటి చర్యలకైనా భారత దేశం ముస్లిం ల మద్దతూ ఉంటుందని తెలిపారు. ఇలాంటి సంఘటన లు పునరావృతం కాకుండా కేంద్రం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇలాంటి వారిని కఠినంగా శిక్చించాలని అన్నారు. భారతదేశం లో హిందూ ముస్లిం లు అన్నదమ్ములవలే కలిసిమెలిసి ఉన్నారని దీన్ని విచ్చిన్నం చేయాలనీ ఉగ్రవాదులు చేసే కుట్రలు ఎన్నటికీ సఫలం కావని ఈ సందర్బంగా వారిని హెచ్చరించారు. ఈ సందర్బంగా ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉగ్ర దాడి లో ప్రాణాలు కోల్పోయిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు.అటుపిమ్మట స్థానిక తహసీల్దార్ పార్థసారధి కి మెమోరాండం అందజేశారు. ఈ ర్యాలీ హాఫీజ్ సయ్యద్ మునవ్వర్ అలీ, హాఫీజ్ సయ్యద్ అజార్, సయ్యద్ ఇబ్రహీం, బాబర్ అలీ ఖాన్,సర్వర్ పాషా,షాద్ నగర్ క్రిస్టియన్ అసోసియేషన్ అధ్యక్షులు స్వామి దాస్,జమృద్ ఖాన్,రబ్ జామి, జాకిర్ హుస్సేన్,అసద్, గౌస్ జానీ,మహబూబ్, ముబీన్ ఖాన్, ముబారక్ అలీ ఖాన్, కబీర్ అహ్మద్, అలీం సకిబ్,ముస్తాక్ హుస్సేన్,పాషా, తాహేర్, ఖదీర్, సలీం, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## దుబ్బ రామకృష్ణ సోదరుని వివాహనికి హాజరైన ప్రముఖులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ సోదరుడు దుబ్బ శ్రీకాంత్ –సదవని వివాహానికి హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, బిజెపి మాజీ ఎంపీ బుర్ర నర్సయ్య గౌడ్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద నరేష్ మాదిగ, బీజేపీ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, పాశం భాస్కర్, భువనగిరి తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి,మొగుల శ్రీనివాస్, జనాగం పాండు, సిపిఎం జిల్లా అధ్యక్షులు ఎండి జాంగిర్, సిపిఎం నాయకులు కొండమడుగు నరసింహ, అనురాధ, సిర్పంగి స్వామి, బర్రె జాంగిర్, పోతం చెట్టి వెంకటేశ్వర్లు,అడిషనల్ సీపీ పి అశోక్ కుమార్,చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి,రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు,వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్, మల్లయ్య, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు బట్టు రామచంద్రయ్య, నాగారం అంజయ్య, బోడ సునీల్, ఇటుకల దేవేందర్, నర్సింగరావు, మంద శంకర్, తదితరులు పాల్గొని నూతన వధువరులను దీవించారు.

## టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి కలిసిన ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి




**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 25:** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతను నూతన ఆవిష్కరణలను రైతులకు అందజేయడానికి డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యజమాన్య సంస్థ) మరిపెడ డివిజన్ కమిటీకి చైర్మన్ గా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ నియమించి భాధ్యతలు తీసుకున్న అనంతరం శుక్రవారం మహబూబాబాద్ జిల్లా రెడ్యాల గ్రామానికి చెందిన టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలో మిత్ర పక్షం అయిన సి.పి.ఐ పార్టీ పక్షాన నాకు అవకాశం కల్పించడంలో మీ అందరి సహాకారం మరువలేనిది అన్నారు ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు అవకాశం రావడం గొప్ప విషయమని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ మరియు ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ కృషి ఉందని డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ ద్వారా రైతులకు రైతు సంఘాల నాయకులకు పంటల విషయంలో విత్తనాల విషయంలో సాంకేతిక నైపుణ్యంతో ఎలాంటి సందేహాలు ఉన్న కూడా వ్యవసాయ శాఖ అధికారులను సమన్వయం చేసి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సమావేశాలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు 500 బోనస్ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మీ భాధ్యతలు ఎంతో శ్రద్ధతో ప్రభుత్వానికి డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ కు పేరు తెచ్చేలా భవిష్యత్తులో మీకు మరిన్ని ఉన్నత పదవులు అవకాశాలు వచ్చేలా పనిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు లయన్ బొడ్డుపల్లి ఉపేంద్రం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మాదవపెద్ది అమరేందర్ రెడ్డి, బొద్దుగొండ మాజీ సర్పంచ్ ముక్కా లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఉపాధ్యాయ బృందం

● పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసిన తొలి అక్షరం రిపోర్టర్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాలోత్ దేవేందర్ నాయక్ 12 వసంతాల పెళ్లి రోజు పూర్తి చేసుకొని 13వ,వసంతంలో అడుగుపెట్టిన రోజా– దేవేందర్ నాయక్, భరత్ కుమారుడు (మహేష్ బాబు), ప్రణీత కుమార్తె ,లు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మిత్రులు శ్రేయోభిలాషులు భూక్య సురేష్,భూక్య నరేష్,శేఖర్ మాస్టర్,తెలుగు మాస్టర్ ఊడుగుల శ్రీకాంత్, జి అశోక్, కుమార్ వార్డెన్, నెకొండ మండలం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి గ్రీన్ చిల్లి రమేష్, కొయ్యడ సుధాకర్ తొలి అక్షరం రిపోర్టర్ నెక్కొండ మండలం, మార్త శివ, తదితర శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## భూభారతీపైన అవగాహన సదస్సు

- పాల్గొన్న ఎమ్మెల్యే మందుల సామేల్,జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం శుక్రవారం రోజున భూ భారతి అవగాహన సదస్సును మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ధరణి అనే దరిద్రం పోయి భూ భారతి అనే మంచి పథకం తెచ్చింది మన ప్రభుత్వం అన్నారు.భూ భారతి ధ్వారా రైతుల సమస్యలు తిరుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం హనుమంతరావు, తహసీల్దార్, మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేముల వీరేశంని కలిసిన వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి వలిగొండ–రామన్నపేట మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, డైరెక్టర్ నరేందర్ రెడ్డి శుక్రవారం రోజున నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంని మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిసినారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకి శాలువాతో చిరుసన్మానం చేశారు.

## ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి అశ్రునివాళి



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో భారత్ ఉగ్రవాదానికి తలవంచలు న్యాయం కచ్చితంగా జరిగి తీరుతుంది. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ.నెక్కొండ పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నుండి తెలంగాణ సెంటర్ వరకు కొవ్వొత్తుల మార్చ్ ర్యాలీ నిర్వహించి ప్రాణాలు కోల్పోయిన 26 మంది ఆత్మలకు నివాళులర్పించారు. అధిక సంఖ్యలో నెక్కొండ పట్టణ పౌరులు పాల్గొన్నారు.



# డోర్నకల్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సీసీ పనులు ప్రారంభం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్



**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 25:** మండల కేంద్రంలో సీసీ పనులను మాజీ ఎంపీటీసీ జినుకల అనురాధ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ నిధులు 30 లక్షలతో గ్రామంలో సీసీ పనులు చేపడుతున్నట్లు తెలియజేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కోటి రూపాయలతో సీసీ రహదారుల పనులు చేసినట్లు తెలిపారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్ సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని గ్రామాలు అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రతి ఇంటింటికి కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సంక్షేమ పథకాలే కాంగ్రెస్ కుశ్రీరామరక్ష అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుదుల రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి ఏరానాగి రమేష్, సీనియర్ నాయకుడు అల్వాల శ్రీనివాస్, యూత్ నాయకుడు కాశ యాకయ్య, గౌని యాదగిరి, ఎర్ర రవి, ఏరా నాగి వెంకన్న , యాకయ్య, మంచినీళ్ల రఘు, రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శక్తి అభియన్‌లో చేరండి

- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి
- డాక్టర్.సల్ల సౌజన్య నేషనల్ అడ్వైజర్,సిఎస్ శివలాల్ నీతికర్ నేషనల్ కోఆర్డినేటర్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్25:** దేశ జనాభాలో 50 శాతం ఉన్న మహిళలకు జనాభా ప్రతిపాదినిక వనరులలో విద్యలో ఉద్యోగాలలో అవకాశాలను చట్టసభల్లోకి వారికి కావలసిన 50 శాతం హక్కులను సాధించడానికి పోరాటం చేయడానికి ఏర్పడింది.ఈ శక్తి అభియాన్ మహిళలు వారి నిత్యజీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పైన సమాజంలో పాతుకుపోయిన వివక్ష పైన పోరాడడానికి ఒక వేదికగా ఉంటుంది.ఈ కార్యక్రమం మహిళల హక్కులు జనాభా ప్రతిపాదన రావలసిన వాటాలు మరియు వారికి రావలసిన గుర్తింపు ఆలోచనలపై ఆధారపడి ఉంటుంది.లోక్సభ ప్రతిపక్ష నేత అయిన మా నాయకుడు రాహుల్ గాంధీ మహిళల పట్ల ఉన్నతమైన ఆలోచన విధానంతో ఎంతో మేధో మధనం చేసిన తర్వాత భారత రాజకీయ వ్యవస్థలు గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడం కోసం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ శక్తి అభియాన్ ప్రతిష్టాత్మకంగా స్థాపించారు.ఈ కార్యక్రమం మొదలైన 18 నెలల్లోని దేశం మొత్తంలో 5వేల పైగా శక్తి క్లబ్స్ నిర్మించి 31వేల మంది సభ్యులతో కూడిన నెట్వర్క్ ను తయారు చేశారు.అదేవిధంగా తెలంగాణలో 145 క్లబ్స్ ను వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసి వారికి రాజకీయంగా సామాజికంగా అవగాహన సదస్సులు శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. సమకాలిన గాడి తప్పిన రాజకీయ వ్యవస్థను మార్చాలన్న రాజకీయ వ్యవస్థలో హింసను దూరం చేయాలన్న మహిళల ఆలోచన అన్నింటా వారి భాగస్వామ్యం ఎంతో అవసరం అని తెలిపారు.

# మహబూబ్ నగర్‌ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**తొలి అక్షరం/మహబూబ్నగర్:** మహబూబ్ నగర్ ను అన్ని విధాలా అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నాం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నగర పాలక పరిధి లోని వార్డు నెంబర్లు 35 , 36 , 45 , 46 , 48, 49 వార్డు ల్లో మొత్తం ఆరు వార్డు లలో 2 కోట్ల 80 లక్షల రూపాయల తో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణపు పనుల కోసం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో 200 కోట్ల రూపాయలతో మహబూబ్ నగర్ పట్టణం లో సిసి రోడ్లు, డ్రైన్ లు కోసం ఖర్చు చేశామని ఆయన తెలిపారు. రానున్న రోజుల్లో ఇంకా వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుంచి తెచ్చి మహబూబ్ నగర్ ను అభివృద్ధి చేస్తాం అని ఆయన స్పష్టం చేశారు అర్బన్ ఛాలెంజ్ మిషన్ కింది 400 కోట్ల రూపాయల పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి పంపించడం జరిగింది ఆయన తెలిపారు. అలాగే అమృత్ పథకం ద్వారా 260 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, డిస్ట్రిక్ట్ నాలెడ్జ్ హబ్ ను 27 కోట్ల తో మొదలు పెట్టుకోబోతున్నాం అని ఆయన చెప్పారు.మహబూబ్ నగర్ కార్పోరేషన్ ను అన్ని విధాలా అభివృద్ధి చేయుటకు నిరంతరం శ్రమిస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్ పి వెంకటేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ మాజీ మున్సిపల్,వైస్ చైర్మన్ షబ్బర్ అహ్మద్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ సాయి బాబా, సిజె బెనహర్, మున్సిపాలిటీ కమీషనర్ మహేష్ ,ఎం.ఈ. సందీప్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,చిన్న ఖాజా పాషా షౌకత్ అలీ ,ఉమర్ లక్ష్మణ్ నాయక్ అంజాద్, రాషెద్ ఖాన్ హన్మంతు, నాయకులు ఫక్రూ ,ముకుందం రమేష్ ,అర్షద్ అలీ పాల్గొన్నారు.



# పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది..!!

- పహల్గాం పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని ఖండిస్తున్నాం..
- టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్..



**తొలి అక్షరం/నెల్లికుదురు,ఏప్రిల్ 25:** ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని టి పి టి ఎఫ్ జిల్లా కార్యదర్శి సంఘ శ్రీనివాస్ హెచ్చరించారు. ఇటీవల జరిగిన పహల్గాం పర్యాటకులపై ఉగ్రదాడిని జిల్లా టిపిటిఎఫ్ శాఖ తీవ్రంగా ఖండిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జమ్మూ కాశ్మీర్ లోని మినీ స్విట్జర్లాండ్ గా భావించే పహల్గంను సందర్శించిన వివిధ ప్రాంతాల పర్యాటకులపై జరిగిన వేసవి విడిది కోసం పహల్గంను సందర్శించిన పర్యాటకులపై మతం పేరు అడిగి మానవత్వం లేకుండా,అమానుషంగా ఉగ్ర వాదులు దాడి చేయడం ద్వారా 26 మంది అమాయకులు బలి కావడం దురదృష్ట కరమైన సంఘటన అని, మతాల పేరు తో జరిగే ఇలాంటి దాడులను దేశ ప్రజలు మతాలకు అతీతంగా ముక్త కంఠంతో వ్యతిరేకించడం దేశ ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళుల అర్పిస్తూ, వారిపైన జరిగిన దాడిని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

# మలేరియా నియంత్రణకు వైద్య సిబ్బందితోపాటు ప్రజల భాగస్వామ్యం ఉండాలి

- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి.సైదులు),ఏప్రిల్25:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యముతో వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి నుంచి కెమిస్ట్రీ భవన్ వరకు ప్లకార్డ్స్ చేత పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ ర్యాలీని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు జెండా ఊపి ప్రారంభించారు. తరువాత పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్లో జరిగిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ...ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నినాదం మరింత పట్టుదలతో సమిష్టి కృషి ద్వారా సమాజ భాగస్వామ్యంతో 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత సమాజాన్ని సాధించే దిశగా" చర్యలు చేపట్టాలని తెలిపారు.రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటింటి జ్వర సర్వేలు చేపట్టి వ్యాధి పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించాలని తెలిపారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని తెలిపారు.మలేరియా నివారణ చర్యలలో భాగంగా నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆంటీ లార్వల్ ఆపరేషన్ చేపట్టాలని కోరారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతలో భాగంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత చర్యలు పాటించి వ్యాధులనుండి స్వీయ రక్షణ పొందాలని కోరారు.కీటక జనిత వ్యాధుల ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆచార్య పతి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ సిబ్బంది సహకారంతో వైద్య సిబ్బంది కలిసి పని చేయాలని వ్యాధులు నమోదైన ప్రాంతాలలో విస్తృతంగా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి,డిప్యూటీ డిఎం, హెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ అర్చన, వైద్యాధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ యశస్విని, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డిఎంఓ రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా అధికారి మాడిశెట్టి శ్రీనివాస్,అజయ్, విజయేంద్ర కుమార్ హెల్త్ సూపర్వైజర్లు మధుకర్, సదానందం, అంజద్ అలీ, నర్సమ్మ, వైద్య సిబ్బంది నాగరాజు, మురళి, సత్యనారాయణ, చక్రపాణి, కుమార్, కోర్నేల్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది, ఆశాలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉగ్ర దాడులను నిరసిస్తూ క్రొవొత్తుల నిరసన ర్యాలీ




**తొలి అక్షరం/జోగులంబ గద్వాల్:** ర్యాలీలో పాల్గొని సంతాపం వ్యక్తం చేసిన.జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.కాశ్మీర్ లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం క్రొవొత్తులతో నిరసన వ్యక్తం చేశారు.పాత బస్టాండు నుండి క్రిష్ణవేణి చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గంలో ఉగ్రవాదులు పర్యాటకులను 27 మందిని పొట్టన పెట్టుకున్న ఘటనను నిరసిస్తూ,కాశ్మీర్ ఘటనను ముక్తకంఠంతో ఖండించారు.ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు,డిటిడిసి నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్,భాస్కర్ యాదవ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,పులిపాటి వెంకటేష్,శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్,పాతపాలెం ఆనంద్ గౌడ్,సురేష్,జమ్మిచేడు ఆనంద్,టిఎన్ఆర్ జగదీష్, వెంకటస్వామి ఆచారీ,మహేష్, కౌసర్ బేగ్, సామి,మ్యదం రామకృష్ణ తిమోతి నాగరాజు,కృష్ణయ్య గౌడ్,బంగి నవీన్,నారాయణ, రాజారెడ్డి,పాల్గొన్నారు.

# శివశంకర్ మృతదేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని బీసీ కాలనీకి చెందిన అన్నారం శివ శంకర్ శుక్రవారం రోజు మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.వీరివెంటా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ప్రజా సంఘుల, యన్ జీవో సంఘాల ఆధ్వర్యంలో టీయుడబ్లుజే అధ్యక్షులు ఎలిమినేటి నగేష్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ప్రజా సంఘాలు, యన్జీవో సంఘాల ఆధ్వర్యంలో టియుడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్ జన్మదినం సందర్భంగా శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యన్ కే యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, రెడ్డి జాగృతి నాయకులు పైళ్ల పద్మా రెడ్డి,బీసి సంఘం నాయకులు మాతృసేవా సంస్థ అధ్యక్షులు కందారపు శ్రీశైలం మల్లన్న కురుమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ మండల అధ్యక్షులు ఎలిమినేటి నగేష్ జన్మదినం సందర్భంగా తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేపించి దుశాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాత్రికేయులు లోడి భాస్కర్, చెరుకు మల్లేశం,రేగోటి పాండు, కాడిగాళ్ల సిద్దులు పాల్గొన్నారు.

# ముత్యం వెంకన్న కుటుంబాన్ని పరామర్శించిన మూడ్ బాలు చౌవాన్




**తొలి అక్షరం/చిన్న గూడూరు ఏప్రిల్ 25:** మహబూబాబాద్ జిల్లా బి.ఆర్ఎస్ నాయకులు ముత్యం వెంకన్న గౌడ్ తండ్రి స్వర్గ స్తులు అయినందున ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి కుటుంభ సభ్యులను పరమార్శించి, ప్రగాఢ సంతాపం, సానుభూ తిని ప్రకటించిన కాకతీయ యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు మూడ్ బాలు చౌహన్, బి. ఆర్. ఎస్ జిల్లా నాయకులు శ్రీరామ్, టీపీసీసీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డి. వై. గిరి

# కాశ్మీర్ పహల్గాంలో జరిగిన దాడిలో మృతుల ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్ పహల్గాంలో టూరిస్టులమీద జరిగిన టెర్రసిస్టు దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. తుపాకులు బాంబులతో హిందూ ధర్మం మీద దాడి చేస్తే ప్రతిదాడి భయంకరంగా ఉంటుందని రాజాపేట బీజేపీ తరపున హెచ్చరించారు.

